## డాల్ఫిన్ పరిశోధన కేంద్రం

జాతీయ డాల్ఫిన్ పరిశోధన కేంద్రాన్ని బీహార్‌లోని పాట్నాలో ఇటీవల ప్రారంభించారు. గంగా నదిలోని డాల్ఫిన్‌ను రక్షించుకొనేందుకు ఉద్దేశించింది ఇది. ఈ తరహా కేంద్రం భారతదేశంలో ఇదే మొదటిది.

**ఒబేదుల్లా:** తెలంగాణరాష్ట్ర మైనారిటీ ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్‌గా ఒబేదుల్లా కొత్వాల్ నియమితులయ్యారు.

## దినోత్సవాలు

**మహిళా దినోత్సవం**




- ఏటా మార్చి 8న మహిళా దినోత్సవం నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం 'మహిళల ప్రోత్సాహం: ప్రగతి వేగవంతం

**నిరాయుధీకరణ-విస్తరణ వ్యతిరేక అవగాహన రోజు**

- 2022, డిసెంబర్ 7న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ తీర్మానం మేరకు ఏటా మార్చి 5న నిర్వహిస్తున్నారు. ఆయుధాలు లేకుండా చేయడం, అలాగే అవి సంఖ్యాపరంగా మరింత విస్తరించకుండా ఉంటే జరిగే మంచి పట్ల అవగాహన కల్పిస్తారు.

**జన్ ఔషధి దివస్**

- ఏటా మార్చి 7న జన్ ఔషధీ రోజుగా నిర్వహిస్తారు. 2019 నుంచి దీన్ని కొనసాగిస్తున్నారు. జనరిక్ ఔషధాల వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు తెలియజేసేందుకు ఈ రోజును నిర్వహిస్తున్నారు.




**ప్రపంచ బ్యాంక్**

- వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే ప్రపంచ బ్యాంక్ తాజాగా 'మహిళ, వ్యాపారం, న్యాయం' అనే సూచీని విడుదల చేసింది. ఇందులో భారత్ 113వ స్థానంలో ఉంది. మొత్తం 190 దేశాలకు ర్యాంకులను కేటాయించారు. ఇందుకు ఎనిమిది అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నారు. మహిళలకు వేతనాలు, వావాహం, మాతృత్వం, ఆస్తులు, పింఛన్, పెట్టుబడి తదితర అంశాల ద్వారా ర్యాంకులను కేటాయిస్తున్నారు.




**వరల్డ్ పావర్టీ క్లాక్**

- తీవ్ర పేదరికాన్ని తగ్గించడంలో భారత్ పురోగతి సాధించిందని తాజా నివేదికలో తేలింది. వరల్డ్ పావర్టీ క్లాక్‌ను ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్, జర్మనీకి చెందిన ఆర్థిక సహకార మంత్రిత్వ శాఖ సహాయం చేస్తాయి. వీటి ద్వారా వివిధ దేశాల్లో పేదరిక అంశాలను లెక్కిస్తారు. భారత్‌లో దారిద్ర్య రేఖకు దిగువన కేవలం 3 శాతం మంది మాత్రమే ఉన్నారని ఈ నివేదిక తెల్పింది. ప్రపంచ బ్యాంక్ నిర్ణయించిన పేదరిక గీత ఆధారంగా ఈ గణనను చేపట్టారు.

**ప్రపంచ వాణిజ్య సంస్థ**

- రెమిటెన్స్‌లను సరిహద్దు దాటించే క్రమంలో అవుతున్న వ్యయాన్ని తగ్గించాలంటూ

## అంతర్జాతీయం

భారత్ ప్రతిపాదన చేసింది. ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రుల స్థాయి చర్చల్లో భాగంగా భారత్ దీన్ని ప్రతిపాదించింది. రెమిటెన్స్‌లు అంటే అర్థం కావాలి. భారతదేశానికి చెందిన పౌరులు వివిధ దేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. వారు పొందిన వేతనంలో కొంత తమ కుటుంబ సభ్యులకు పంపిస్తారు. వీటినే రెమిటెన్స్‌లు అంటారు. ఇలా ఏ దేశం నుంచి పంపుతున్నారో అక్కడి నుంచి వచ్చే మొత్తంలో కొంత ఫీజు రూపంలో చెల్లించాలి. దీన్ని తగ్గించాలన్నది భారత్ ప్రతిపాదన. చాలా దేశాలు దీనికి మద్దతు ఇచ్చినా, అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది. గతేడాది రెమిటెన్స్‌లను పొందడంలో భారత్ అగ్రస్థానంలో ఉంది.

**అంతర్జాతీయ సౌర కూటమి**

- పనామా ఇటీవల అంతర్జాతీయ సౌర కూటమిలో చేరింది. ఇందులో 97వ స్థానం పొందిన దేశం ఇది. పనామా హర్యానాలోని గురుగ్రామ్ కేంద్రంగా అంతర్జాతీయ సౌర కూటమి పనిచేస్తుంది.

**యూరోపియన్ యూనియన్**

- ప్యాకేజింగ్ వృథాను అరికట్టడంతో పాటు ఒకసారి వినియోగించి పారేసే ప్లాస్టిక్‌ను



పూర్తిగా రద్దు చేయాలని యూరోపియన్ యూనియన్ నిర్ణయించింది. ఇది 27 దేశాల కూటమి. బెల్జియంలోని బ్రస్సెల్స్ కేంద్రంగా పనిచేస్తుంది.

**బిమ్‌స్టెక్**




- ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌ను బిమ్‌స్టెక్ కూటమి ప్రారంభించింది. బిమ్‌స్టెక్ పూర్తి రూపం- బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ టెక్నికల్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కో ఆపరేషన్. బంగ్లాదేశ్‌లోని ఢాకా కేంద్రంగా పనిచేస్తుంది. ఫారిన్ సర్వీస్‌లో ఉండే వాళ్లకు వివిధ దౌత్య అంశాలపై సమాచార మార్పిడి కోసం ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు.

**కిర్గిజిస్థాన్**

- కిర్గిజిస్థాన్‌లో తియాన్-షాన్ పర్వత శ్రేణిలో ఉన్న గ్రామస్థులు కృత్రిమ హిమానీ నదాలను సృష్టించారు. కరవు ప్రాంతంలోని రైతులకు ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి.

**మాల్దీవులు**

- సైనిక ఒప్పందాన్ని చైనాతో కుదుర్చుకుంది. అలాగే తమ దేశంలో భారత్‌కు చెందిన సైనిక సంబంధమైన ఏ వ్యవస్థ కూడా ఉండరాదని ఆదేశించింది. ముయిజ్జు అధ్యక్షుడు అయిన ప్పటి నుంచి భారత్, మాల్దీవుల మధ్య వివాదాలు మొదలయ్యాయి. ఆయన చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు.

**యూఏఈ**

- యూఏఈలో పనిచేస్తున్న భారత శ్రామికుల కోసం ఒక బీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. జీవన రక్షణ అని దీనికి పేరు పెట్టారు. సహజ, ప్రమాద మరణాలకు కూడా ఈ బీమా పథకం వర్తిస్తుంది. రహదారి ప్రమాదాల వల్ల పాక్షిక లేదా పూర్తిస్థాయి వైకల్యం చెందినా పరిహారం అందుతుంది.

**నికరాగ్వా**

- మధ్య అమెరికాలోని దేశం నికరాగ్వా. 'ఇండియన్ ఫార్మకోపియా'ను ఆ దేశం అంగీకరించింది. ఈ నిర్ణయం తీసుకున్న తొలి స్పానిష్ భాష మాట్లాడే దేశం ఇదే. ఇండియన్ ఫార్మకోపియా అంటే భారతదేశంలో ఔషధాలకు ప్రమాణాలు నిర్ణయించే సంస్థ.

**మీథేన్ శాట్**

- మీథేన్ శాట్‌ను అమెరికా విజయవంతంగా ప్రయోగించింది. స్పేస్ ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ ద్వారా నిర్దేశిత కక్ష్యలోకి పంపింది. మీథేన్ ఉద్గారాలను అధ్యయనం చేసేందుకు ఇది ఉద్దేశించింది. అలాగే మీథేన్ ఉద్గారాలకు కారణాలను కూడా అన్వేషిస్తుంది. పర్యావరణ పరిరక్షణ ఉద్దేశంతో దీన్ని ప్రయోగించారు. మీథేన్ అనేది హరిత వాయు ఉద్గారం. భూతాపానికి రెండో అతిపెద్ద కారణంగా చెప్పవచ్చు. కార్బన్-డై-ఆక్సైడ్ అనేది భూ తాపానికి అతిపెద్ద కారణం.



**సముద్ర లక్ష్మణ**

- సముద్ర లక్ష్మణ పేరుతో భారత్, మలేషియా ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వరకు విశాఖపట్నంలో ద్వైపాక్షిక విన్యాసాలను నిర్వహించాయి. ఇందులో భారత నావికాదళ నౌక కిల్టాన్, మలేషియా తరఫున కేడీ లెకిర్ పాల్గొన్నాయి.



**రాష్ట్రాల్లో నీతి**

- డిజిటల్ రంగంలో మౌలిక సదుపాయాల పెంపుతో పాటు సుపరిపాలనను అందించే ఉద్దేశంతో రాష్ట్రాల్లో నీతి అనే పేరుతో ఒక వేదికను కేంద్రం ప్రారంభించింది. పది రంగాలకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకోవడంలో ఈ వ్యవస్థలు తోడ్పడుతాయి. అవి.. వ్యవసాయం, విద్య, శక్తి, ఆరోగ్యం, జీవనోపాధి-నైపుణ్యం, తయారీ, ఎంఎస్ఎంఈ, పర్యాటకం, పట్టణ, జలవనరులు, లింగ సమానత్వం, పర్యావరణ మార్పు.

**నీటి లోపల మెట్రో రైలు**

- భారతదేశంలో తొలిసారి నీటి లోపల మెట్రో సౌకర్యాన్ని కోల్‌కతాలో ప్రారంభించారు. జాతీయ మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిలో ఇది కీలక పాత్ర పోషించనుంది. భారతదేశంలో తొలి మెట్రో



## జాతీయం

సౌకర్యం కూడా ఈ నగరంలోనే అందుబాటులోకి వచ్చింది. నీటి లోపల ఈ మెట్రో 4.8 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది.

**కేరళ**

- దేశంలో కృత్రిమ మేధతో పనిచేసే తొలి ఉపాధ్యాయురాలిని ఐఆర్ఐఎస్ పేరుతో కేరళలో ప్రవేశపెట్టారు.

**పోస్టల్ బ్యాలెట్**

- పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనే వారి కనీస వయస్సును 85 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో ఇది 80 సంవత్సరాలుగా ఉంది.

**ఐఎన్ఎస్ జటాయు**




- ఐఎన్ఎస్ జటాయు అనే నౌకను నావికాదళం లక్షద్వీప్‌లోని మినికాయ్‌లో ప్రారంభించింది. దేశంలో భద్రత, మౌలిక సదుపాయాల కల్పనలో ఇది కీలకంగా మారనుంది. లక్షద్వీప్‌లో ఇది నావికా దళానికి రెండో క్షేత్రం.

**మహారాష్ట్ర**

- నాగ్‌పూర్‌లో అన్ని భవనాలను 2050 నాటికి శూన్య ఉద్గారాలు సాధించేలా చేయాలని ప్రణాళిక రూపొందించారు. దేశంలో శూన్య ఉద్గారాల భవన నిర్మాణ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించిన తొలి నగరం ఇదే. ఈ తరహా ప్రణాళిక రూపొందించిన ప్రపంచంలో ఆరో నగరం ఇది.

**ఎమ్మెల్సీల నియామకాల నిలిపివేత**

- గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర హైకోర్టు తప్పుపట్టింది. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉండగా దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ నాటి మంత్రి మండలి తీర్మానం చేసింది. గవర్నర్ తమిళిసై



## తెలంగాణ

పంపింది. వాటిని ఆమె వివిధ కారణాలు చూపుతూ తిరస్కరించారు. దీంతో కోర్టులో కేసు దాఖలయ్యింది. తాజాగా కోర్ట్ దీనిపై తీర్పును వెలువరించింది. మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నేరుగా తిరస్కరించకుండా తిరిగి పంపించాల్సిందని అభిప్రాయపడింది.

**తైక్వాండోలో రికార్డ్**

- మహిళలతో తైక్వాండో ప్రదర్శన నిర్వహించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నిజామాబాద్ జిల్లా మహిళలు చోటు దక్కించుకున్నారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో 14 వేల మంది శిక్షణ పొందారు. వీరంతా ప్రదర్శన నిర్వహించడం ద్వారా రికార్డ్ నమోదయ్యింది.

**లక్క గాజులకు జీఐ**



- లక్క గాజులకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) ట్యాగ్ దక్కింది. హైదరాబాద్‌లోని పాతబస్తీలో వీటిని విక్రయిస్తారు. రెసిన్‌ను కొలిమిపై కరిగిస్తే లక్క వస్తుంది. దీన్ని వృత్తాకారంలో మలిచి, దానిపై స్ఫటికాలు, రాళ్లు, పూసలు, అద్దాలను హస్తకళాకారులు చేతితో అమరుస్తారు. ఎలాంటి పరికరం లేకుండా ఇవి తయారవుతాయి. తెలంగాణలో జీఐ ట్యాగ్ అందుకున్న 12వ ఉత్పత్తి ఇది.

## వార్తల్లో వ్యక్తులు

**సుధామూర్తి**

- ప్రముఖ రచయిత్రి, సంఘ సంస్కర్త సుధామూర్తిని రాజ్యసభకు నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని 80వ అధికరణం ప్రకారం రాష్ట్రపతి 12 మందిని రాజ్యసభకు నామినేట్ చేయవచ్చు. ఈ అధికరణం ప్రకారమే సుధామూర్తి రాజ్యసభ



సభ్యత్వాన్ని పొందారు.

**గణేశ్ బరాజ్య**

- గుజరాత్ రాష్ట్రానికి చెందిన, కేవలం 3 అడుగులు మాత్రమే ఉన్న గణేశ్ ఎంబీబీఎస్ పూర్తి చేశారు. 'డ్వార్ఫిజమ్' ఇబ్బందులు పడిన అతను, సీటు కూడా దక్కకపోవడంతో న్యాయ పోరాటం చేసి ఎంబీబీఎస్‌ను విజయవంతంగా పూర్తిచేశారు.

**తమస్ సుల్యోక్**

- హంగేరీ కొత్త అధ్యక్షుడిగా తమస్ సుల్యోక్ ఎన్నికయ్యారు.

**షెహబాజ్ షరీఫ్**

- పాకిస్థాన్ నూతన ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ బాధ్యతలను స్వీకరించారు. ఆయన ఆ దేశ ప్రధాని కావడం ఇది రెండోసారి. ఇటీవల ఆ దేశంలో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో, సుదీర్ఘ కాలం తర్వాత కూటములు ఏర్పడ్డాయి.

**సుమన్ కుమారి**



- భారతదేశ తొలి మహిళా స్నైపర్‌గా సుమన్ కుమారి కొత్త చరిత్రను సృష్టించారు. ఆమె సరిహద్దు భద్రతా దళంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఎనిమిది వారాలు విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకొని స్నైపర్‌గా మారారు.

**వి. రాజేంద్ర శర్మ**
**ఫ్యాకల్టీ**
9849212411

